కాటారం పీహెచ్‌సీ ఆవరణను పరిశీలిస్తున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

ప్రభుత్వ భూములను పరిరక్షించుకోవాలి

- పీహెచ్‌సీలో సుందరీకరణ పనులు చేపట్టాలి
- విద్యతోనే బంగారు భవిష్యత్
- భూపాలపల్లి కలెక్టర్ భవేశ్‌మిశ్రా

కాటారం, ఫిబ్రవరి15 : ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. కాటారం మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. మండలకేంద్రంలోని తిమ్మన్న కుంట భూమిలో మినీ స్టేడియం నిర్మించేందుకు రూ.30 లక్షలు మంజూరయ్యాయన్నారు. వెంటనే రూ.10 లక్షలతో చుట్టూ ఇనుప కంచె, రూ.20 లక్షలతో క్రీడా ప్రాంగణాన్ని సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. క్రీడా సామగ్రిని భద్రపరిచేందుకు వీలుగా మినీ బిల్డింగ్ నిర్మించి సీసీ కెమెరాలు, సోలార్ లైట్స్ ఏర్పాటు చేయాలన్నారు. బ్యాడ్మింటన్, షటిల్ కోర్టుల ఏర్పాటుతో పాటు నడకమార్గాన్ని నిర్మించాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణను పరిశీలించి ఆవరణలో పండ్లు, పూల మొక్కలతో సుందరీకరణ చేయాలన్నారు. ఎర్రకుంట చెరువు శిఖం భూమి ఆక్రమణకు గురికాకుండా వెంటనే సర్వే చేసి హద్దులు నిర్ణయించి ప్రభుత్వ భవనాల నిర్మాణం కోసం భూమిని ఉపయోగించాలన్నారు. మేడిపల్లి శివారు అటవీ స్థలాన్ని పరిశీలించి న్యాక్ నిర్మాణం కోసం వినియోగించాలన్నారు. అనంతరం కాటారం జిల్లా పరిషత్ హైస్కూల్‌ను సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు సబ్జెక్టులను బోధించారు. విద్యార్థుల ప్రతిభ, పాఠాలపై పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, ఎంపీడీవో అడ్డూరి బాబు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీటీసీ జాడి మహేశ్వరి, పీఆర్ డీఈ సాయిలు, ఏఈ అశోక్, పీహెచ్‌సీ డాక్టర్ మౌనిక, కో-ఆప్షన్ సభ్యుడు అజీజ్, నాయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ వెంకటరామిరెడ్డి

యంత్రాల పనితీరుపై అవగాహన కల్పించాలి

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 15: సింగరేణి సంస్థలో వినియోగిస్తున్న యంత్రాల పనితీరుపై ఉద్యోగులు, కార్మికులకు మల్టీ డిపార్ట్‌మెంట్ టీమ్స్ సభ్యులు అవగాహన కల్పించాలని సింగరేణి భూపాలపల్లి ఏరియా ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం సింగరేణి వర్క్ షాపులో మల్టీ డిపార్ట్‌మెంట్ టీమ్స్ ఉత్పత్తి, వ్యయం, మిషనరీల పనితీరు, సింగరేణి సంస్థ భవిష్యత్తు, ఉత్పత్తి లక్ష్యాలపై ఉద్యోగులు, కార్మికులకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా వెంకటరామిరెడ్డి హాజరై మాట్లాడారు. నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలు సాధించడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఉత్పత్తి, ఉత్పాదకత, ఉత్పత్తి వ్యయం వంటి విషయాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఏజీఎం ఎస్ జ్యోతి, ఏరియా ఇంజినీర్ రామకృష్ణారెడ్డి, ఏరియా అధికారి ప్రతినిధి అజ్మీరా తుకారాం, ఇన్‌చార్జి ఇంజినీర్ శ్రీనివాస్, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ, స్టోర్ ఇంజినీర్ మల్లికార్జున్, ఐఈడీ ఆఫీసర్ వసంత్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

23 మందికి ఇన్‌స్పైర్ మనక్ అవార్డులు

ములుగురూరల్, ఫిబ్రవరి15 : 2023-24 విద్యా సంవత్సరానికి గాను కేంద్ర శాస్త్ర సాంకేతిక మండలి, నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇన్‌స్పైర్ మనక్ అవార్డులకు జిల్లాలోని 23మంది విద్యార్థులు ఎంపికైనట్లు డీఈవో అబ్దుల్‌హై గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్కో విద్యార్థికి రూ.10వేల చొప్పున వారి ఖాతాల్లో జమ అవుతాయన్నారు. వాటితో ప్రాజెక్టులు తయారు చేసి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. గైడ్ టీచర్ల సూచనలతో విద్యార్థులు సృజనాత్మకతను సందర్శించాలని సూచించారు. ఎంపికైన విద్యార్థుల వివరాలకు జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ 99123 42270 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-319437

CHANGE OF NAME

★I, MIRZA ABDUL BAIG, R/o. 13-3-97/3, Patak Street, Matewada, Warangal, TS. Hence forth shall be known as MIRZA AFZAL BAIG, S/o. Mirza Yakoob Baig. NT-311759

★I, RAFIQ SULTANA, R/o. 13-3-97/3, Patak Street, Matewada, Warangal, TS. Hence forth shall be known as RAFEEQ SULTHANA, W/o. Mirza Afzal Baig. NT-311759

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

మెడికల్ కాలేజీ ఏర్పాటుకు చర్యలు

- డీఎంఈ డాక్టర్ శివరామకృష్ణ
- ములుగు దవాఖానలో వైద్యులతో సమావేశం
- జాతరలో 50 పడకల దవాఖాన, మెడికల్ క్యాంప్‌లు

వైద్యులతో మాట్లాడుతున్న డీఎంఈ శివరామకృష్ణ, కమిషనర్ అజయ్‌కుమార్

ములుగు, ఫిబ్రవరి15 (నమస్తే తెలంగాణ) : ములుగు జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని డీఎంఈ డాక్టర్ శివరామకృష్ణ అన్నారు. గురువారం ములుగు ప్రభుత్వ దవాఖానలో వైద్యులతో డీఎంఈతో పాటు వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీందర్‌నాయక్ సమావేశం నిర్వహించారు. మెడికల్ కాలేజీకి కావాల్సిన సిబ్బంది, మౌలిక వసతులపై చర్చించారు. అనంతరం డీఎంఈ మాట్లాడుతూ మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసం ములుగు ప్రభుత్వ దవాఖానను ఇప్పటికే డీఎంఈకి బదిలీ చేసినట్లు తెలిపారు. కళాశాల ఏర్పాటు కోసం ప్రిన్సిపాల్‌ను సైతం నియమించామని, ఆయన ఇప్పటి వరకు విధుల్లో చేరలేదని, త్వరలో చేరాలని ఆదేశించినట్లు చెప్పారు. విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులు, టీచింగ్ స్టాఫ్‌తో పాటు హాస్టల్ నిర్వహణ కోసం కలెక్టర్‌తో మాట్లాడి భవనాలను సిద్ధం చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసం తమ శాఖ ద్వారా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. మహా జాతర సందర్భంగా మేడారంలో 50 పడకల దవాఖానతో పాటు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. కేఎంసీతో పాటు ఇతర ప్రాంతాల నుంచి స్పెషాలిటీ వైద్యులను జాతరలో అందుబాటులో ఉంచి అన్ని విభాగాల్లో వైద్య సేవలందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ అల్లెం అప్పయ్య, దవాఖాన సూపరింటెండెంట్, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ పూజారి రఘు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవోలు

ఏటూరునాగారం/వెంకటాపురం(నూగూరు)/మంగపేట/తాడ్వాయి/కాటారం/మహదేవపూర్/మల్హర్, ఫిబ్రవరి 15 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ములుగు, భూపాలపల్లి జిల్లాలకు బదిలీపై వచ్చిన పలు మండలాల ఎంపీడీవోలు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇందులో భాగంగా ఏటూరునాగారంలో రాజ్యలక్ష్మి విధుల్లో చేరగా జడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీపీ అంతటి విజయ, మాజీ సర్పంచ్ ఈసం రామ్మూర్తి, సూపరింటెండెంట్ ఉమారాణి, పంచాయతీ కార్యదర్శి రమాదేవి తదితరులు మర్యాద పూర్వకంగా కలిశారు. వెంకటాపురం (నూగూరు)లో జీ రాజేంద్రప్రసాద్, మంగపేటలో కృష్ణప్రసాద్, తాడ్వాయిలో సుమనవాణి, మల్హర్‌లో శ్యాంసుందర్ బాధ్యతలు స్వీకరించగా కార్యాలయ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిశారు. కాటారంలో అడ్డూరి బాబు విధులు చేపట్టగా, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, పలువురు కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు. మహదేవపూర్‌లో కే వెంకటేశ్వర్లు బాధ్యతల్లో చేరగా ఎంపీపీ బన్సోడ రాణీబాయి, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాతో సన్మానించారు.

పలువురు తహసీల్దార్లు..

మల్హర్/ చిట్యాల/ టేకుమట్ల, ఫిబ్రవరి 15 : మల్హర్, చిట్యాల, టేకుమట్ల మండలాల నూతన తహసీల్దార్లుగా రవికుమార్, ప్రహ్లాద్, విజయలక్ష్మి గురువారం బాధ్యతలు స్వీకరించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో చిట్యాల డిప్యూటీ తహసీల్దార్ శివ, ఆర్ఐ రాజు, సీనియర్ అసిస్టెంట్ సాయి జయంతి, శశి, ఏఎస్‌వో సాయికిరణ్, రెవెన్యూ సిబ్బంది తహసీల్దార్ ప్రహ్లాద్‌ను శాలువాతో సన్మానించారు. టేకుమట్ల తహసీల్దార్ విజయలక్ష్మికి డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్, ఆర్ఐ సంతోష్, సీనియర్ అసిస్టెంట్ విజయ్‌కుమార్, జూనియర్, రికార్డు అసిస్టెంట్లు, రెవెన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాలతో సత్కరించారు.

చిన్నబోయినపల్లి-తాడ్వాయి మధ్యలో దెబ్బతిన్న జాతీయ రహదారి

ప్రమాదకరంగా జాతీయ రహదారి

ఏటూరునాగారం, ఫిబ్రవరి 15 : ఇసుక లారీల ఓవర్‌లోడ్‌తో అనేక చోట్ల ప్రమాదకరంగా మారిన జాతీయ రహదారిని అధికారులు పట్టించుకోవడం లేదు. వాజేడు, వెంకటాపురం, మంగపేట మండలాల్లో అనేక చోట్ల రోడ్లపై గుంతలు పడ్డాయి. ఏటూరునాగారం నుంచి తాడ్వాయి వరకు, ముల్లకట్ట బ్రిడ్జి నుంచి ఏటూరునాగారం వరకు జాతీయ రహదారిపై ఇసుక ఓవర్‌లోడ్‌తో రోడ్డు దెబ్బతిన్నది. దీంతో వాహనాదారులకు ప్రమాదకరంగా మారింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి కిందపడిపోతున్నారు. రోడ్లు దిగబడినట్లు కావడంతో టైర్లు ఎక్కినపుడు స్కిడ్ అవుతున్నది. వాహనదారులు అప్రమత్తంగా లేకపోతే ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలున్నాయి.

వందశాతం పన్నులు వసూలు చేయాలి

- భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ రాజేశ్వర్

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 15 : మార్చి 31న నాటికి భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో 100శాతం పన్నులు వసూలు చేయాలని కమిషనర్ టీ రాజేశ్వర్ సంబంధిత శాఖ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఇటీవల బదిలీపై వచ్చిన రాజేశ్వర్ గురువారం కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పన్నుల వసూళ్లలో ఎలాంటి నిర్లక్ష్యం వహించొద్దని, నిర్దేశించిన సమయంలోగా స్పెషల్ డ్రైవ్ ద్వారా ప్రత్యేక టీంలు పన్నులు పూర్తిగా వసూలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాటీలోని ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు. కాగా, నూతన కమిషనర్ రాజేశ్వర్‌ను బిల్ కలెక్టర్లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సంకటి సదానందం, బిల్ కలెక్టర్లు ఎడ్ల సాయిలు, కరీం, వెంకటేశ్వర్లు, రాజు, రాధాకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రామ భక్తులతో నేడు శోభాయాత్ర

ములుగురూరల్, ఫిబ్రవరి 15 : జిల్లా కేంద్రంలోని డీఎల్‌ఆర్ ఫంక్షన్ హాల్ నుంచి 200 మంది రామ భక్తులతో శోభాయాత్ర నిర్వహించనున్నట్లు సీతారామాంజనేయ దేవస్థానం కమిటీ అధ్యక్షుడు గండ్రకోట కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అయోధ్యలో ప్రతిష్ఠించిన బాలరాముడి దర్శనార్థం వెళ్లే భక్తుల కోసం ఈ శోభాయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. సాయంత్రం 4 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్‌కు చేరుకొని ఉమ్మడి జిల్లాలోని 1400 మంది భక్తులతో బయలుదేరి 18న అయోధ్యకు చేరుకొని, రాముడిని దర్శించుకున్న అనంతరం 20న ములుగుకు తిరిగి రానున్నట్లు తెలిపారు.

డీఆర్‌డీవోను సన్మానిస్తున్న కార్యాలయ సిబ్బంది

విధుల్లో చేరిన డీఆర్‌డీవో శ్రీనివాస్‌రావు

ములుగురూరల్, ఫిబ్రవరి15 : ములుగు డీఆర్‌డీవోగా ఆకవరం శ్రీనివాస్‌రావు గురువారం జాకారం గ్రామం వద్ద ఉన్న కార్యాలయంలో విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయనను కార్యాలయ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు.

నేటి ధర్నాలో టీఎన్‌జీవోలు పాల్గొనాలి

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 15 : ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఏఐఎస్‌జీఈఎఫ్) జాతీయ ఉపాధ్యక్షుడు మారం జగదీశ్ ఆదేశాల మేరకు నేడు కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాలో జిల్లాలోని టీఎన్‌జీవోలు మధ్యాహ్న భోజన సమయంలో ధర్నాలో పాల్గొనాలని జిల్లా అధ్యక్షుడు బూరుగు రవి గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన సమస్యలైన సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ విధానాలను పునరుద్ధరించడం, ఇన్‌కమ్‌టాక్స్ పరిమితి రూ.10 లక్షలకు పెంచడం, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడం, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తి చేయాలనే డిమాండ్‌తో ధర్నా చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, డిపార్ట్‌మెంట్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు, యానిట్ల కమిటీ సభ్యులు, ప్రాథమిక సభ్యత్వం పొందిన ప్రతి ఉద్యోగి ధర్నాలో పాల్గొనాలన్నారు.

భక్తులకు మెరుగైన సేవలందించాలి

- సిబ్బంది అందుబాటులో ఉండాలి
- హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్

మేడారం ఆస్పత్రిలో సౌకర్యాలను తెలుసుకుంటున్న హెల్త్ డైరెక్టర్ రవీందర్‌నాయక్

తాడ్వాయి, ఫిబ్రవరి15 : మేడారం భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హెల్త్ డైరెక్టర్ రవీందర్‌నాయక్ అన్నారు. హెల్త్ సెక్రటరీ ఆదేశాల మేరకు ఆయన వైద్య విదాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ శివప్రసాద్‌తో కలిసి ముందస్తు జాతర క్యాంపులతో పాటు ఈనెల 20 నుంచి నిర్వహించే యాక్షన్ ప్లాన్ వివరాలు తెలుసుకున్నారు. జాతర పరిసరాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను పరిశీలించిన వారు అందిస్తున్న సేవల వివరాలు, ఏయే రుగ్మతలకు సంబంధించిన వారు వస్తున్నారని తెలుసుకున్నారు. ప్రధాన దవాఖాన ఏర్పాటు చేసిన టీటీడీ కల్యాణ మండపాన్ని పరిశీలించారు. వైద్యం పొందుతున్న వారితో మాట్లాడి సేవలందుతున్న తీరును తెలుసుకున్నారు. విధుల్లో నిర్లక్ష్యం చేయకుండా వైద్యం అందిస్తూ, తగిన మందులు నిల్వ చేసుకోవాలని డీఎంహెచ్‌వో అప్పయ్యకు సూచించారు. అనంతరం వనదేవతలు సమ్మక్క,సారలమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కు చెల్లించుకున్నారు.

గట్టమ్మను దర్శించుకున్న ఈసీ కార్యదర్శి

ములుగురూరల్, ఫిబ్రవరి15 : రాష్ట్ర ఎన్నికల కమిషన్ సెక్రటరీ అశోక్‌కుమార్ గురువారం సాయంత్రం గట్టమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో పాటు కార్యదర్శి రమాదేవి, గట్టమ్మ పూజారులు ఆయనకు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మేడారానికి బయలుదేరి వెళ్లారు.

గట్టమ్మ పూజారులతో ఎలక్షన్ కమిషన్ సెక్రటరీ, అదనపు కలెక్టర్

సమ్మక్క గద్దెకు పుట్టింటి సారెను సమర్పిస్తున్న చందా వంశీయులు

సమ్మక్కకు పుట్టింటి సారె

తాడ్వాయి, ఫిబ్రవరి15 : బయ్యక్కపేటకు చెందిన చందా వంశీయులు గురువారం సమ్మక్కకు పుట్టింటి సారెను సమర్పించారు. చందా వంశీయులు పర్శయ్య, గోపాల్‌రావు, స్వామి, శ్రవణ్‌కుమార్, కళ్యాణ్‌కుమార్, రవి, గౌరీశంకర్, నవీన్ వారి కుటుంబ సభ్యులు గురువారం డోలి వాయిద్యాల నడుమ గ్రామంలోని సమ్మక్క పూజా మందిరంలో ధూప దీప నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మేడారంలోని సమ్మక్క గద్దెకు చేరుకుని ఆడబిడ్డకు పుట్టింటి నుంచి తీసుకువచ్చిన సారెతో పాటు ఒడిబియ్యం సమర్పించారు.

శిల్పాలను తిలకిస్తున్న ఆస్ట్రేలియా దేశస్తుడు

రామప్పలో ఆస్ట్రేలియా దేశస్తులు

వెంకటాపూర్, ఫిబ్రవరి 15 : ప్ర పంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయాన్ని గురువారం ఆస్ట్రేలి యా దేశస్తులు టోని, మార్టిన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతను టూరిజం గైడ్ ద్వారా తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రామప్ప టెంపుల్ కార్వింగ్స్ బ్యూటిపుల్‌గా ఉన్నాయని, శిల్పకళ లో లైవ్‌నెస్‌ను ఆర్కిటెక్చర్ అద్భుతంగా చూపించారన్నారు. రామప్పకు యునెస్కో గుర్తింపు వచ్చినప్పటి నుంచి చూడాలనుకున్నామని, తా ము ఇండియాకు రెండోసారి వచ్చామన్నారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు.

వన్యప్రాణుల వేటగాళ్లతో మాట్లాడుతున్న డీఎస్పీ

వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు

కాటారం, ఫిబ్రవరి15 : వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తప్పవని కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి హెచ్చరించారు. గురువారం 15 మంది వేటగాళ్లను తహసీల్దార్ నాగరాజు ఎదుట బైండోవర్ చేశారు. అనంతరం కాటారం పోలీస్‌స్టేషన్‌లో వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ వేటగాళ్లపై నిరంతర నిఘా ఉంచామన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకోవాలని లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యతగా భావించాలన్నారు. అడవిలో మూగజీవాలతో పాటు ఎంతో మంది ప్రాణాలను బలితీసుకుంటున్న విద్యుత్ కంచెలను ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఆయన వెంట సీఐ నాగరాజునరావు, ఎస్సై అభినవ్ ఉన్నారు.

సింగరేణి ఉద్యోగులకు క్వార్టర్స్ కేటాయింపు

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 15: భూపాలపల్లి సింగరేణి ఏరియా ఎంవీటీసీ కార్యాలయంలో అర్హత గల ఉద్యోగులకు అధికారులు క్వార్టర్స్ కేటాయించారు. మొత్తం 333 ఖాళీ క్వార్టర్స్ ఉండగా 467 మంది దరఖాస్తు చేసుకున్నారు. గురువారం సీనియార్టీ ప్రకారం కౌన్సెలింగ్ నిర్వహించి 248 మందికి క్వార్టర్స్ కేటాయించారు. కార్యక్రమంలో డీజీఎం రవికుమార్, అధికార ప్రతినిధి అజ్మీరా తుకారాం, ఎస్ఈ సారయ్య, సెక్యూరిటీ ఆఫీసర్ రవి, డీవైపీఎం క్రాంతికుమార్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

'పీఎం విశ్వకర్మ'ను వినియోగించుకోవాలి

- డీపీవో నారాయణరావు

మాట్లాడుతున్న ఎంఎస్ఎంఈ నవీన్ కుమార్

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 15 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చేతి వృత్తిదారులు పీఎం విశ్వకర్మ పథకాన్ని వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు, అసిస్టెంట్ డైరెక్టర్, ఎంఎస్ఎంఈ నవీన్‌కుమార్ అన్నారు. గురువారం ఎంఎస్ఎంఈ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని చేతి వృత్తిదారులకు పీఎం విశ్వకర్మ పథకం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ పథకం ద్వారా కళాకారుల నైపుణ్యాలను పెంపొందించేలా శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. అలాగే టూల్‌కిట్లు, పరికరాలు పంపిణీ చేస్తామన్నారు. జిల్లా లీడ్‌బ్యాంక్ మేనేజర్ తిరుపతి, ఎంప్లాయిమెంట్ అధికారి అరూరి శ్యామల, పరిశ్రమల అధికారి సురేశ్ పాల్గొన్నారు.

ఆహార పదార్థాల తయారీలో నిబంధనలు పాటించాలి

- ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రోహిత్‌రెడ్డి

మేడారంలో స్వీట్ షాపులో తనిఖీలు చేస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు

ములుగు, ఫిబ్రవరి15 (నమస్తే తెలంగాణ) : మేడారం జాతర సందర్భంగా హోటల్ నిర్వాహకులు, తినుబండారాలు విక్రయించే దుకాణదారులు ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించాలని ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రోహిత్‌రెడ్డి అన్నారు. గురువారం మేడారంలో వివిధ జిల్లాల ఫుడ్ సేఫ్టీ అధికారులతో బృందాలుగా ఏర్పడి హోటల్స్, ఆహార పదార్థాలు తయారు చేసే కేంద్రాలను తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఓ స్వీట్ షాపులో రంగులు కలిపిన 15లీటర్ల మంచి నూనెను ధ్వంసం చేసి నిర్వాహకుడికి నోటీస్ ఇచ్చారు. ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ భక్తులకు వేడి వేడి కల్తీ లేని శుభ్రమైన ఆహార పదార్థాలు విక్రయించాలన్నారు. భక్తులు సైతం కొనుగోలు, వినియోగంపై అవగాహన పెంచుకోవాలన్నారు. తాగునీటితో పాటు ఆహార పదార్థాలు, కూల్ డ్రింక్స్‌పై జాగ్రత్త వహిస్తూ గడువు తేదీలను సరిచూసుకోవాలన్నారు. తనిఖీల్లో ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల ఫుడ్ సేఫ్టీ అధికారులు అమృతశ్రీ, బాపూజీ, కృష్ణమూర్తి, ఎన్ అనూష, వాసురామ్, ప్రత్యూష, ఆర్ అనూష, సిబ్బంది ఉన్నారు.

అవయవదానం మరొకరికి ప్రాణదానం

అవగాహన కల్పిస్తున్న ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్

గణపురం, ఫిబ్రవరి 15 : అవయవదానంతో మరొకరికి ప్రాణదానం చేయొచ్చని సదాసాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు అవయవదానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తం గా ఈ కార్యక్రమం విద్యార్థులకు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్ర మంలో జీవన్‌దాన్ ట్రస్ట్ సీనియర్ ప్లాంట్ కోఆర్డినేటర్ డాక్టర్ భానుచందర్, కార్యదర్శి భీష్మాచారి, జనరల్ సెక్రటరీ లింగ మూర్తి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజ దేవుడే, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

వాగులో జేసీబీతో కందకం తవ్విస్తున్న ఎస్సై సుధాకర్

ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవు

టేకుమట్ల, ఫిబ్రవరి15 : ఇసుక అక్రమ రవాణ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై గట్ల సుధాకర్ అన్నారు. టేకుమట్ల-రాఘవారెడ్డిపేట గ్రామాల మధ్య ఉన్న చలివాగులోకి వాహనాలు (ట్రాక్టర్లు) పోకుండా జేసీబీతో కందకాలు తవ్వించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలాల్లో పెట్టిన ఇసుక మేటలను తొలగిస్తున్నమని చెప్పి కొందరు వాగులోని ఇసుకను తరలిస్తున్నారన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే వాహనా